Assembles Of The Living Elohim (1 Tim 3:15), India Presents..............




Satyamunakai Poratam REGD. No. 67970/97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. NO. H/APM/01**
Valid upto 12/2009
Posted on 30th of Every Month
Annual Subscription Rs.50/-
To:

Editor & Publisher : **Bro. Isaac E. Kusuma**
**MALIKIPURAM** - 533 253
E.G.Dt. (A.P) India
E-mail : info@aotle-india.org
Phone : 08862-227613
Cell : 9908831613

VOLUME : 11 | 4th - 5th 5768 (June - July 2007) | Pages : 4 | Issue : 114, 115

**గమనిక : ఈ పత్రిక కేవలం సత్యాన్వేషకుల కొరకు మాత్రమే గాని, క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు.**

# ఈ క్రైస్తవ సంఘాలు అన్నీ ఎవరివి?

## ఎవరి ఆధీనంలో ఉన్నాయి? ఎవరి ఆధీనంలో ఉండాలి?

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

యషువ మెస్సీయ ఈ భూలోకంలో శరీరధారియైయున్న దినములలో "**ఈ బండమీద నా సమాజమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియొదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను**," అనెను మత్తయి 16:18.

ఈ సమాజమునకు యషువ మెస్సీయయే మూలరాయి (ఎఫెస్సీ 2:20), ఆయనే శిరస్సు (ఎఫెస్సీ 5:23), అపోస్తలులు ప్రవక్తలు వేసిన పునాది మీద మనం కట్టబడుచున్నాము (ఎఫెస్సీ 3:20).

పరిశుద్ధులు సంపూర్ణులుగునట్లు మెస్సీయ శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్యధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపోస్తలనుగాను, కొందరిని ప్రవక్తలను గాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులుగాను ఉపదేశకులను గాను నియమించెను. ఎఫెస్సీ 4:13.

యషువ మెస్సీయ తన పని ముగించి శిష్యులకు బాధ్యతలు అప్పగించాడు, మత్తయి 28:18-20, యోహాను 21:15-17, యెరూషలేములోను, యూదయలోను, సమరయలోను, దేశములయందంటను, భూదిగంతముల వరకూ ఆయనకు సాక్షులై సువార్త ప్రచురించు భారమును తన శిష్యులపై మోపెను. అ॥కార్యములు 1:8.

పెంతెకోస్తుపండుగ దినమునాడు కేఫా (పేతురు) ప్రసంగంతో మూడు వేలమంది మేడగదిలో ఉన్న 120 మందితో చేర్చబడి గొప్పసమాజముగా చేయబడినది, తద్వారా ఆయన శిష్యుల బోధనల ద్వారా, సూచక క్రియల ద్వారా, అద్భుతముల ద్వారా, గద్దింపుల ద్వారా సమాజములు లెక్కకు విస్తరించుచూ వ్యాపించెను. అ॥కార్యములు 6:7; శోధనలు, బాధలు, కష్టాలు మొదలగునవి ఎదురు వచ్చుచున్నను ఆయన శిష్యులు ఆయన కార్యమును సంపూర్తి చేయుచూ వచ్చిరి. ఆది అపోస్తలుల ఆధ్వర్యంలో విశ్వాసులందరూ ఏక ఆత్మ, ఏక హృదయం కలిగి జీవించారు అ॥ కార్యములు 4:32, ఆది అపోస్తలులు సమాజములను ఎలానడిపించారో, వారి సిద్ధాంతము లేవో క్షుణ్ణంగా తెలుసుకోవాలనుకుంటే, **"ఆది అపోస్తలుల సమాజము ఏది? 1-2"** పత్రికల కొరకై వ్రాయండి.

తదుపరి ఆది అపోస్తలుల సమాజములకు ఎదురైన తప్పుడు బోధలులో **"సున్నతి పొందాలి"** అనునది. అ॥కార్య 15వ అధ్యాయం: ఆది సమాజములకు రాబోయే విపత్తును గూర్చి యషువ మెస్సీయ, అపోస్తలుడైన సౌలు, మరియు ఇతర శిష్యులు ముందుగానే హెచ్చరించారు. మత్తయి 7:15-23, అ॥కార్యములు 20:29-30, 2 కొరింథీ 11:14,15, 2 పేతురు 2:1 సున్నతి సంబంధులైన యూదుల వలన యషువ మెస్సీయ, మరియు ఆయన శిష్యులు చాలా శ్రమలు, బాధలు, వేదనలు, అనుభవించారు. స్వార్థపరులైన పెద్దలు, అధికార దాహంతో నింపబడిన పెద్దలు మొదలగు వారు ప్రధానత్వములను కోరి అపోస్తలుల బోధలనే అంగీకరించక, సమాజములకుయిబ్బంది కలుగ జేయుచూ ప్రజలను వెలివేయుచున్న సంఘటనలు కూడా అపోస్తలుల కాలంలో జరిగినవి. 3 యోహాను 9,10. సమాజములు పెరుగుచున్న కొలది సమస్యలు ఎదురవ్వడం (అ॥కార్య 6:1),

***(తరువాయి భాగం 2వ పేజిలో)***

# మీరు కూడా వెళ్ళిపోవలెనని యున్నారా?

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

యషువ మెస్సీయ **కఠినమైన మాట** చెప్పినపుడు, ఆయన శిష్యులు ఆ మాట విని సణుగుకున్నారు. అభ్యంతర పడ్డారు. అనేకులు వెనకతీసి మరి ఎన్నడును ఆయనను వెంబడించలేదు. ఆ సమయంలో మిగిలిన 12 మంది శిష్యులను అడిగిన ప్రశ్నయే "**మీరు కూడ వెళ్ళిపోవలెనని యున్నారా?**" అనునది.

ఈ ఆత్మీయ జీవిత ప్రయాణంలో ఎందరో ఎదురవుతుంటారు. కలిసినడుస్తూ ఉంటారు. కఠినమైన మాటలు చెప్పేసరికి లేదా కఠినమైన సమస్యలు ఎదురైనపుడు వెనక్కి వెళ్ళిపోతూ ఉంటారు.

అపోస్తలుడైన సౌలు, బర్నబా, మార్కు అను మారుపేరుగల యోహాను కలిసి మొదటి ప్రయాణం చేసారు. అయితే మార్కు పంఫూలియ అనే ప్రదేశంలో పని కొరకు రాక వెనక్కి వెళ్ళిపోయాడు, (అ॥కార్య 15:38, 13:13).

అపోస్తలుడైన సౌలుతో దేమా అనేక ప్రదేశాల్లో సువార్త చేసాడు కాని, "**దేమా యిహలోకమును స్నేహించి నన్ను విడిచి థెస్సలోనికకు వెళ్ళెను.**" అని 2 తిమోతి 4:10లో వ్రాయబడింది.

అటులనే ఇస్కరియోతు యూదా అపోస్తలులందరితోను కలిసి మంచి సేవ చేసి ఆనందించిన వ్యక్తి అయినా గాని మెస్సీయను, తన తోటి జతపనివారలను విడిచి పస్కా విడిదిగది నుండి బయటకు వెళ్ళిపోయాడు, (యోహాను 13:30.)

**ఎవరు ఉన్నా, ఎవరు పోయిన "తండ్రి"ని పోకుండా చూచుకో గలిగిన వాడే నిజమైన భక్తుడు.**

అపోస్తలుడైన సౌలు ఒక ప్రదేశము లో వాక్యం చెప్పినపుడు అందరూ ఆయనను వదిలి పెట్టి వెళ్ళిపోయారట, (2 తిమోతి 4:16).

"**ఇదిగో మీలో ప్రతివాడును ఎవని యింటికి వాడు చెదరిపోయి నన్ను ఒంటరిగా విడిచిపెట్టు గడియ వచ్చుచున్నది, వచ్చేయున్నది, అయితే తండ్రి నాతో ఉన్నారు గనుక నేను ఒంటరిగా లేను.**" (యోహాను 16:32).

జీవితంలో కొన్ని కొన్ని సార్లు అందరిచేత వదిలివేయబడి ఒంటరిగా మిగిలిపోతూ ఉంటాము. కాని మెస్సీయను నమ్మిన బిడ్డలుగా మనకంటూ ఒక మంచి నిరీక్షణ కలిగి ఉండాలి. మెస్సీయయవలె "**తండ్రి నాతో ఉన్నాడు గనుక నేను ఒంటరిగా లేను**" అని చెప్పగలిగే స్థితిలో ఉండాలి.

భక్తుల జీవితాలను పరిశీలిస్తే బాధ్యత గలిగిన వ్యక్తులు సహితం కొన్ని కొన్ని సార్లు బంధకా ల్లో వదలి వెళ్ళిపోతూ ఉంటారు.

"**అప్పుడు ఫెలిక్సు యూదులచేత మంచివాడనిపించుకొనవలెనని కోరి, సౌలును బంధకములలోనే విడిచిపెట్టి పోయెను.**" (అ॥కార్యములు 24:27)

"**పిలాతు జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవాడై వారికి బరబ్బను విడుదలచేసి యషువను కొరడాలతో కొట్టించి వ్రాను వేయనప్పగించెను**" (మార్కు 15:15).

న్యాయం చెయ్యాల్సిన వాళ్ళే అన్యాయం చేస్తూ ఉంటారు. బలపర్చ

***(తరువాయి భాగం 2వ పేజిలో)***

# "వేను భూమిని మాత్రమే గాక ఆకాశమును కూడ కంపింపజేతును"

బ్రదర్ పి. రాజు

ఇటీవల ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ లండన్ నుండి వెలువడే ఒక వార్తా పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చాడు. దాని సారాంశం ఏమిటంటే, "ఉల్కాపాతం, అణుయుద్ధం వల్ల భూమి మీద మానవాళి మొత్తం తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఉందని, కాబట్టి సౌరకుటుంబంలోని ఇతర గ్రహాలలో ఆవాసాలు ఏర్పరచుకోవాలని, విశ్వంలో కాలనీలు ఏర్పాటు చేసుకొంటే మన భవిష్యత్ భద్రంగా ఉంటుంది." అని సెలవిచ్చారు. ఈ హాకింగ్ గారికి భౌతిక శాస్త్రంలో ఐన్‌స్టీన్ తర్వాత అంతటి గొప్ప శాస్త్రవేత్తగా పేరుంది. కాబట్టి ఈయనగారి మాటలను జనులు చాలా గట్టిగానమ్ముతున్నారు. చాలామంది ధనవంతులు, హాలీవుడ్‌తారలు కొంతమంది ఇప్పటికే అంతరిక్షంలో స్థలాలు కొనుక్కొన్నారు. మరికొంతమంది ఇదే ప్రయత్నంలో ఉన్నారు.

అయితే అంతరిక్ష ప్రయాణానికి ఇప్పుడు వినియోగించే సాంప్రదాయ రాకెట్ల ద్వారా అంతరిక్ష ప్రయాణం సాగించాలంటే 50 వేల సంవత్సరాలు పడుతుంది. కాబట్టి కాల్పనికమైన స్టార్‌షిప్ వంటి సిద్ధాంతం ద్వారా ఇది సాధ్యమవుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు కాంతి వేగాన్ని మించి ప్రయాణించే వస్తువు ఏదీ లేదని కాని మేటర్/ఏంటీ మేటర్ ఎనిహెలేషన్ సిద్ధాంతం ప్రకారం కాంతి కంటే కొద్దిగా తక్కువ వేగంతో ప్రయాణించే దానిని కనుగొని దాని ద్వారా అతి తక్కువ కాలంలో అంతరిక్షంలోనికి ప్రయాణించ

***(తరువాయి భాగం 2వ పేజిలో)***

*(క్రైస్తవ సంఘాలు...1వ పేజీ నుండి)*

ఎదిరించు వారు ఎదిరించు చుండగా (అ॥కార్య 13:8), తర్కించు వారు తర్కించుచుండగా (అ॥కార్యములు 15:2), మాట అతకక విడిపోవు వారు విడిపోవు చుండగా (అ॥కార్యములు 15:39), సమాజముల లో క్రూరమైన తోడేళ్ళు ప్రవేశించినవి (అ॥కార్య 20:29).

ఈ క్రూరమైన తోడేళ్ళను బట్టే అనేక అబద్ధ బోధలు బయలుదేరినవి (2 పేతురు 2:1). ఆఖరికి యషువ మెస్సీయ చెప్పిన రీతిగా (మత్తయి 21:33-41) ఆది అపోస్తలుల సమాజము ముక్క చెక్కలై స్వర్థపరుల చేతుల్లోకి వెళ్ళిపోయింది (3 యోహాను 9,10). గుత్తకాపులు (బోధకులు) కబ్జాదారుల్లా మారిపోయి యషువ మెస్సీయ సమాజమును ముక్క ముక్కలుగా చేసేసారు. ఈ ముక్క చెక్కలే నేడు మనం చూస్తున్న డినామినేషన్లు, మిషన్లు. పేరుకి మాత్రమే ఈ సమాజము లన్నియూ మెస్సీయవి. అధికారం డినామినేషన్ల అధికారులవే. మిషను సంస్థానాధిపతులవే.

యషువ మెస్సీయ తన దాసులను పంపుచుండగా (మత్తయి 21:34-37,23:34,35) వారు అంటే సమాజములను కాయుచున్న బోధకులు, ఇతర బోధకులను రానివ్వకుండా చాలా బాధలకు గురిచేయుచున్నారు. వాస్తవంగా చెప్పాలంటే సమాజమును కాయుచున్న కాపరి గుత్తదారుడే గాని కబ్జాదారుడు కాదు. కాని గుత్తకి చేయవలసిన వాడు కబ్జాదారునిగా మారి సమాజమును ఆక్రమించుకుని: ఇది నా సమాజము లేక ఇది మా డినామినేషను, మా మిషను, ఇతరు లెవ్వరూ ఇక్కడ బోధించకూడదు. ఒకవేళ బోధించినా, మాకుగాని మా సమాజమునకుగాని వ్యతిరేకమైన వర్తమానం చెప్పకూడదు అని అంటున్నారు. వాక్యం ఏమంటుందో చూద్దాము! అందుచేత ఇదిగో నేను మీ యొద్దకు ప్రవక్తలను, జ్ఞానులను, శాస్త్రులను పంపుచున్నాను, మీరు వారిలో కొందరిని చంపి సిలువవేయుదురు, కొందరిని మీ సమాజమందిరములలో కొరడాలతో కొట్టి, పట్టణము నుండి పట్టణమునకు తరుముదురు, మత్తయి 23:34, ఇప్పుడు జరుగుతున్నది ఇదే. సత్యము చెప్పే బోధకులను ఎవరినీ సంఘాలకు బోధకులు రానివ్వరు. వారిని ప్రసంగం చేయనివ్వరు. పైగా వారిని హింసిస్తూ ఉంటారు. మాటలతో శారీరకంగా, మానసికంగా బాధిస్తూ ఉంటారు. ప్రసంగాలకు చాన్సు యివ్వరు.

ఈ కబ్జాదారులు/ఆక్రమణ దారులు పరమ తండ్రి సేవకులను గాని, ఆయన సిద్ధాంతములను గాని గౌరవించరు. వీరే అబద్ధబోధకులైయుండి పరమ తండ్రి ద్వారా పంపబడిన వారిని అబద్ధ బోధకులంటారు. ఆ విధంగా సమాజములలో గుంటనక్కలు, బోధకులుగా చలామణి అవ్వుచూ సత్యసంబంధులను దరికి రానివ్వడంలేదు. సత్యమును సమాజసభ్యులకు బోధించనివ్వడంలేదు.

మెస్సీయ సమాజ క్షేమాభివృద్ధికొరకు, పరిచర్య ధర్మము జరుగుటకుగాను ఆయన అపోస్తలులను, ప్రవక్తలను, సువార్తికులను, కాపరులను, ఉపదేశకులను నియమించినా, వారినెవ్వరినీ బోధకులు రానివ్వకుండా సంఘములకు వారే శిరస్సులైనట్లు, సంఘములే వారి స్వంతం అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.

అడుక్కునేవాళ్ళు ఊళ్ళు పంచుకున్నట్లు, మిషనరీలు ప్రాంతాలు పంచుకున్నారు. ఏజెన్సీ ప్రాంతం ఒకడిదైతే, ఎడారి ప్రాంతం ఇంకొకడిది. సముద్ర ప్రాంతం ఒకడిదైతే, నదీ ప్రాంతం ఇంకొకడిది. వీళ్ళ సంఘాలలో వీళ్ళ అధికారమేగాని పరమ తండ్రి మాటకు అసలు విలువేలేదు.

ఒకసారి మేము ఏజెన్సీ ప్రాంతం సువార్త నిమిత్తమై వెళ్లాము. అక్కడ ఒకతను "ఈ సంఘాలన్నీ మా బిషప్ గారివి" అన్నాడు. సంఘాలు అన్నీ యషువ మెస్సీయవి, బిషప్ కేవలం ఒక గుత్తదారుడు మాత్రమే అన్నాను. బిషప్ అంటే యషువ మెస్సీయకు ఒక పాలేరు లాంటివాడు అని అన్నాను. కావాలంటే లూకా 17:7-10 వరకూ చదువు అన్నాను. ఖచ్చితంగా ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే బాస్‌లు ఎవరూ లేరు అందరూ దాసులే అన్నాను. లూకా 22:24-27, అయితే ఈ సత్యము నెరుగని మిషనరీలు, బిషప్పులు, సూపర్‌వైజర్లు వాళ్ళేదో పెద్ద ఘనుల మన్నట్లు ప్రజలముందు నటిస్తూ ఉంటారు. గనుక అది 100 శాతం వేషధారణ మాత్రమే అవుతుంది. సంఘాలను నడిపించే వాళ్ళు వాళ్లనేదో పరమ తండ్రి తన సేవకు పిలిచినట్లు, ఏదో బయలుపరిచినట్లు చెపుతూ ప్రజలను నమ్మింపజేస్తూ ఉంటారు. ఒకవేళ అది కొంచెం నిజమే అయినా సత్యము దగ్గరకు వచ్చేసరికి వాళ్ళు అంగీకరించరు. బైబిల్లో యిలాంటి వారిని అనేక మందిని మనం చూడవచ్చును. చూడడాన్కి చాలా భక్తిపరుల్లా, నీతిమంతుల్లా కనిపించినా వారి అంతరంగంలో వారి మాటకే గాని పరమ తండ్రి మాటకు విలువ నివ్వరు. ఈ మిషన్లు, డినామినేషన్లు వాటిని నడిపించువారు అంతే: ఉ.దా: లూసీఫర్‌ని తీసుకోండి. లూసీఫర్ మొదట్లో చాలా మంచివాడు. తర్వాత తర్వాత వాడి అంతరంగం గూర్చి బైబిలు ఏమి చెప్తుందో చూద్దామ! యెహెజ్కేలు 28:1-7 వరకూ చదవండి.

**"గర్విష్టుడవై - నేనొక దేవతను, దేవతనైనట్టు సముద్రము మధ్యను నేను ఆసీనుడనై యున్నాను అని నీవనుకొనుచున్నావు; నీవు ఎలోహీంవు కాక మానవుడవై యుండియు ఎలోహీంకి తగినంత అభిప్రాయము కలిగియున్నావు. నీవు దానియేలు కంటే జ్ఞానవంతుడవు. నీకు మర్మమైనదేదియులేదు,"** యెహెజ్కేలు 28:2.

**"నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడువరకూ ప్రవర్తన విషయంలో నీవు యదార్థవంతుడవుగా ఉంటివి. అయితే నీకు కలిగిన విస్తారమైన వర్తకము చేత లోలోపల నీవు అన్యాయము పెంచుకొని పాపము చేయుచు వచ్చితివి,"** యెహెజ్కేలు 28:16.

ఇదే పరిస్థితి సంస్థలను నడిపించే నాయకుల్లో కనిపిస్తుంది. నేను-ఇది నారాజ్యం- ఇది నా సామ్రాజ్యం అన్నట్లు, పరమతండ్రి మాటను ప్రక్కకుపెట్టి, ఆయన పంపించుచున్న దాసులను అల్లరిచేస్తూ ప్రవర్తిస్తున్నారు. వీరు క్రూరమైన తోడేళ్ళై యుండి గొఱ్ఱెచర్మము ధరించిన సాధువులవలె నటిస్తున్నారు.

మా ఏరియాలో ఒకడున్నారు. వాడు సబ్బాతు సంఘం నుండి వచ్చి డబ్బుకి అమ్ముడయ్యి ఆదివారం ఆరాధనచేస్తున్నాడు. చాలా హీన స్థితి నుండి వచ్చి వాడి కుయుక్తి తెలివితేటలతోను, మోసకరమైన పనులతోను చాలా గొప్పవాడయ్యాడు ఆర్థికంగా, హోదాతోపాటు ఉంపుడుగత్తెను కూడా సంపాదించాడు. దొరలు వచ్చే సమయానికి ప్రజలను ప్రోగుచేయ్యాలి గనుక డిశెంబరు నెలలో "క్రిస్మస్‌కు ఆహ్వానం" అంటూ పత్రికలు పంచుతాడు. 4 లేక 5 మేకలను కోసి ప్రజలకు క్రిస్మస్ పండుగ చేస్తూ ఉంటాడు. క్రీస్తునందు దీనదాసుడు అని వ్రాసుకుంటాడు. కాని వాస్తవానికి వీడు చాలా హీనమైనవాడు. మెస్సీయ డిశెంబర్‌లో పుట్టలేదు, ఆయన బైబిలు క్యాలెండరు ప్రకారం 7వ నెల ఏతనీమ్

*(తరువాయి భాగం 4వ పేజీలో)*

---

*(నేను భూమిని... 1వ పేజి నుండి)*

వచ్చుని ఆయన వివరించారు. అసలు భూమి మీద అణుయుద్ధం, ఉల్కాపాతం ఎందుకు సంభవిస్తాయి? ఆ సమయంలో మనం ఇతర గ్రహాలలో నివాసం ఉంటే ఆ విపత్తునుండి మనం తప్పించుకోగలమా అన్న విషయాలను లేఖనాల ద్వారా పరిశీలిద్దాం.

జెఫన్యా అనే ప్రవక్త ద్వారా సర్వశక్తిమంతుడైన యావె గాలిలో ఎగిరే పక్షులనుండి, నీళ్ళలో ఉండే చేపలవరకూ పశువులను, మనుష్యజాతిని భూమి మీద ఎవరూలేకుండా ఊడ్చివేస్తానని సెలవిచ్చాడు (జెఫన్యా 1:2,3). ఎందువలనంటే జనులు యావె దృష్టికి పాపం చేశారు కనుక ఆయన రోషాగ్నిచే సమస్త జీవరాశిని ఆయన నాశనం చేయబోవుచున్నాడు. అదే విధంగా ఆకాశమును భూమియు, భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగుదినము వరకు అగ్నికొరకు నిలువచేయబడినవి అని పేతురు ద్వారా ప్రవచింపబడినది (2 పేతురు 3:7). పై వాక్యాల్ని బట్టి మనం చూచినట్లయితే, జనులు యావె యందు భయభక్తులు చూపక, ఆయన ఆజ్ఞలు అతిక్రమించుటవల్ల పాపం చేశారు కాబట్టి వారిని నాశనము చేయాలని ఆయన నిశ్చయించుకున్నాడు. మరి ఆనాశనము నుండి తప్పించుకోవాలంటే మనం దీనులై యావెను వెదకి, వినయముకలిగి నీతి అనుసరించాలి (జెఫన్యా 2:3). నీతి అంటే ఏమిటి? మన ఎలోహీం అయిన యావె మన కాజ్ఞాపించినట్లు ఆయన సన్నిధిని ఈ సమస్తమైన ఆజ్ఞలను అనుసరించి మనము నడుచుకొనునప్పుడు మనకు నీతి కలుగును (ద్వితీ 6:25).

అయితే మనిషి ఆలోచనలు వేరేవిధంగా ఉన్నాయి. ఆదినుండి మనిషి సృష్టికర్త యొక్క ఆలోచన ప్రకారం గాక తన కిష్టం వచ్చినట్లు చేయుచున్నాడు. ఆదిలో జల ప్రళయం తర్వాత సర్వశక్తిమంతుడైన యావె నోవహును అతని కుమారులనను ఆశీర్వదించి **"మీరు ఫలించి అభివృద్ధిపొంది భూమిని నింపుడి"** అని చెబితే వారు షీనారు దేశమందు గల మైదానంలో నివసించి అక్కడ సమస్త భూమి యందంతట చెదిరిపోకుండా ఆకాశాన్నంటే ఒక గోపురం కట్టాలని నిర్ణయించుకున్నారు. మరల జలప్రళయం వస్తే ఆ గోపురంలో తలదాచుకొందామని వారి ఆలోచన. అప్పుడు తండ్రి వారు నిర్ణయించిన ప్రకారం వారి భాషను తారు మారు చేసి వారిని చెదరగొట్టెను.

ఇప్పుడు కూడా మనిషి మరల సొంత జ్ఞానంపై ఆధారపడి ఆలోచిస్తున్నాడు. గాలిలో ఎగిరే పక్షులను చూచి తాను కూడా అవిధంగా గాలిలో ఎగరాలని దానికై ఎన్నో ప్రయత్నాలు చేశాడు. చివరకు రైట్ బ్రదర్స్ ప్రయోగాలు ఫలించి విమానాలు కనిపెట్టబడిన తర్వార ఆకాశయానం చాలా సులువైంది. అంతటితో ఆగక అంతరిక్షంలోకి, ఆ తర్వాత చంద్రునిపైకి అడుగుపెట్టాడు. ఇంకా ముందుకు వెళ్ళి ఇతర గ్రహాల మీదకు ప్రయాణిస్తున్నాడు. మానవుడు జీవించ దానికి అనువైన పరిస్థితులు ఏఏ గ్రహాలలో ఉన్నాయి అని పరిశోధనలు చేస్తున్నాడు. అక్కడ స్థిరంగా నివాసం ఏర్పరచుకోవాలని ఆలోచిస్తున్నాడు ఈ మధ్య.

అయితే సర్వశక్తిమంతుడైన యావె విషయంలో మానవుడు తప్పుడు అభిప్రాయం కల్గియున్నాడు. ఒకనాడు సిరియనులు అభిప్రాయబడినట్లు నేడు కూడా ఆలోచిస్తున్నారు. వారు మైదానమందు యుద్ధంచేయగా వారు ఓడిపోయి నాశనము అవడం జరిగింది (1 రాజులు 20:23, 28). ఈరోజు ఆయన భూమి మీదగాని ఆకాశంలో దాక్కుంటే ఏమీ చేయలేడని అనుకొంటున్నారు. అయితే సర్వ శక్తిమంతుడైన యావె కేవలం భూమి మీదనే తప్ప ఆకాశంలో ఉన్న వారిని ఏమీ చేయలేడా? ఆయనకు భూమి మీద తప్ప ఆకాశంపై అధికారం లేదా? అని చూస్తే మీ ఎలోహీం ఏడి అని అన్యజనులెందుకు చెప్పుకొందురు? మా ఎలోహీం ఆకాశమందున్నాడు ఆయన తన కిష్టవచ్చి నట్టు సమస్తమును జరిగించుచున్నాడు, అని దావీదు సెలవిచ్చుచున్నాడు (కీర్తన 115:2,3). ఆయన మనుష్యుని యొక్క ఆలోచనకు, జ్ఞానానికి అందనంత ఎత్తులో ఉన్నాడు. అక్కడ నుండి ప్రతి ఒక్కరిని ఆయన పరిశీలిస్తున్నాడు. చివరికాలంలో **"నక్షత్రాలు రాలును, ఆకాశ శక్తులు కదలింపబడును"** అని (మత్తయి 24:29,30) లేఖనాలలో వ్రాయబడి ఉంది. ఈనాడు మానవులు ఎన్నో కృత్రిమ ఉపగ్రహాలను ఆకాశంలోకి పంపించారు, పంపిస్తూనే ఉన్నారు. వీటన్నింటిని ఒకరోజు ఆయన కూల్చివేయనున్నాడు.

గతంలో 'స్కైలాబ్' విషయంలో జనం ఎక్కడ తమ మీద పడుతుందో, ఎక్కడ నాశనమై పోతామో అని కలవరపడడం జరిగింది. ఇవన్నీ భూమి మీద కూలిపోతే మన పరిస్థితి ఏమిటి?

అంతే కాకుండా, "నేను ఇంకొకసారి భూమిని మాత్రమే కాకుండా ఆకాశమును కూడా కంపింపచేతును" (హెబ్రీ 12:26) అని లేఖనం సెలవిచ్చుచున్నది. ఆకాశమును ఆయన ఊపేస్తే అప్పుడు అక్కడ కట్టుకున్న నివాసాలు ఏమౌతాయి? మన మేమౌతాం? "నీవు పక్షిరాజువలె నీ గూటిని ఉన్నత స్థలములలో కట్టుకొనినను అక్కడ నుండి క్రింద

*(తరువాయి భాగం 3వ పేజీలో)*

---

*(మీరు కూడా... 1వ పేజి నుండి)*

వలసిన వాళ్ళే బలహీన పరుస్తూ ఉంటారు. ఓదార్చ వలసిన వారే విమర్శిస్తూ ఉంటారు. వెలుగు చూపించవలసిన వారే కటిక చీకటిలోకి త్రోసేస్తూ ఉంటారు. సహాయ పడవలసిన వారే మొండి చెయ్యి చూపిస్తూ ఉంటారు. ఆశతో పరుగెడుతూ ఉంటే నిరాశే ఎదురవ్వవచ్చు. అయినా బాధపడాల్సింది ఏమీలేదు.

ఏది ఎలా జరగాలని తండ్రి మనకు నిర్ణయించాడో అదే జరుగుతుంది. మెస్సీయ అన్యాయమైన తీర్పు పొందాడని వ్రాయబడి ఉంది. అక్రమకారులలో ఒకడుగా ఎంచబడ్డాడు అని లేఖనం చెపుతుంది. మనం భక్తులైన మాత్రాన మనకంతా మంచియే జరగాలని గాని మంచియే జరుగుతుందని గానిలేదు. **"పట్టాభిషేకము నొందినవాడనైన నేను, నేడు బలహీనుడనైతిని"** అని దావీదు 2 సమూయేలు 3:39 లో అంటున్నాడు.

"యోబు మాటలు కూడా కొన్ని చూద్దామా! యోబు 12:3-5, 16:7-11, 19:7-10, 13-24, 30:1, 9-10.

ఒకసారి దావీదు యొక్క సర్వమూ అమాలేకీయులు నాశనం చేసేసారు. భార్యలు చెరలోకి పోయారు, తన బిడ్డలను బట్టి ప్రజలు రాళ్ళు రువ్వి చంపాలనుకున్నారు. అటువంటి సమయంలో **"దావీదు తన ఎలోహీం అయిన యావెను బట్టి ధైర్యము తెచ్చుకొనెను"** అని 1 సమూయేలు 30:6 ఆఖరి భాగమున వ్రాయబడినది.

ఎవరు ఉన్నా, ఎవరు పోయిన "తండ్రి"ని పోకుండా చూసుకోగలిగిన వాడే నిజమైన భక్తుడు.

---

ఈ పత్రిక నిమిత్తమైన చందాలు గాని కానుకలు గాని పంపించగోరు వారు డైరెక్ట్ ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపించవలసినదిగా కోరుచున్నాము:

Isaac E. Kusuma
State Bank of India, Online account no. 10664134898
Bank code no. 0885, Narsapur

# సంపాదకీయం

అది 1980 నేను ఇంటర్మీడియట్ చదువుచున్న రోజులు. పేరుకు క్రైస్తవ కుటుంబంలో పుట్టి పెరిగినా, ఏదో చిన్ననాటి నుండి అలవాటయ్యిన భక్తి తప్ప బైబిల్లోని లోతైన విషయములు నాకు తెలియవు. మాకుటుంబ పరిస్థితులు, మా ఆర్ధిక స్థితిగతులు సరిగా లేనందున మేమంతా చాలా యిబ్బంది పడుచున్న దినములు అవి. అదే సమయంలో నేను ఒక స్వరము వింటూ ఉండే వాడిని "నరపుత్రుడా! నీవు లేచి నిలబడు నేను నీతో మాట్లాడతాను" అని. అయితే అది ఎప్పుడూ నాకు యిష్టంకాని విషయం గనుక " వద్దు. నేను పాస్టర్ పనిచెయ్యను అది నాకు యిష్టం కాని విషయం" అంటూ త్రోసి పారేస్తూ ఉండేవాడిని. అయితే ఆ తర్వాత నుండీ పాము బుస్స కొట్టుచున్న శబ్ధము లాంటిది నన్ను వెంబడిస్తూ ఉండేది. దానికి భయపడి పండుకునే నా మంచం క్రింద దీపం వెలిగించి, ఒక ప్రక్క దుడ్డు కర్ర పెట్టుకుని పండుకునే వాడిని. అయినా నిద్ర పట్టక బైబిలు తీసి చదువుతూ ఉండేవాడిని. అదే సమయంలో తలపోటు ఎక్కువగా వస్తూ ఉండెడిది. బైబిలు చదువుతూ ఉంటే తలపోటు తగ్గేది. ఎప్పుడైతే తలపోటు తగ్గిందో బైబిలు ప్రక్కకు నెట్టేసి నా పాఠ్యపుస్తకాలు చదువుకొనే వాడిని. పాఠ్యపుస్తకాలు తీసి చదవటం మొదలుపెట్టిన కాసేపటికి మరళా తలపోటు వచ్చేది. తలపోటు పోగొట్టుకోవడం కోసం బైబలు చదువుతూ ఉండేవాడిని. అయితే బైబిలు చదవడం అసలు నాకు యిష్టం కాని విషయం. నేనేదో మంచిగా ఉద్యోగం చేసుకుని హాయిగా బ్రతుకుతూ ఒక విశ్వాసి గానే జీవిస్తూ ఏదో ఒక మంచి పాస్టరు గారికి సహాయకుడనుగా ఉండాలని మాత్రమే నేను కోరుకున్నాను. దానికి భిన్నంగా నాకు జరుగుతూ ఉండేది. అది నాకు ఇష్టం ఉండేది కాదు.

కొంత కాలం పోయేసరికి నా చదువుకు, నామార్గమునకు, నా ఆలోచనలకు, నా ఆశయములకు అభ్యంతరం ఏర్పడింది. అప్పుడు నేను నా పరిస్థితిని కొంత మంది దైవజనులకు చెప్పాను. శుభ్రంగా చదువుకో, మంచిగా ఉండు. అదంతా సాతాను దానినేమీ పట్టించుకోకు అని చెప్పారే గాని నాకు సరియైన రీతిలో ఎవ్వరూ చెప్పలేదు. బుస్స కొట్టుచున్న శబ్ధమును గూర్చి సాతానని అన్నారు. నేను బి.యస్.సి. రెండవ సం॥లోకి వచ్చేసరికి నా పాఠ్యపుస్తకములను ముట్టుకోనివ్వకుండా ఏదో ఒక బలమైన శక్తి నన్ను ఆపివేసింది. నాకు ఇష్టం కాని బైబిలు పై బలవంతం ఎక్కువయ్యింది. నా జీవితం నాశనమై పోయింది అనుకుంటూ తప్పనిసరిపరిస్థితుల్లో కాలేజీ వదిలి బైబిలు కాలేజీకి వెళ్ళవలసి వచ్చింది. బైబిలు కాలేజీలో కూడా చాలా కాలం బైబిలు గూర్చి నేనసలు పట్టించుకోలేదు. "దేవుడా ! నన్ను పిలవ వద్దు. నేను రాను, నాకు ఈపని యిష్టం లేదు. దయచేసి నా దారిన నన్ను పోనియ్యి " అంటూ ఏడ్చి అనేకు సార్లు ప్రార్ధించాను. బుస్స కొట్టుచున్న శబ్ధం గూర్చి బైబిలు కాలేజీలో ఒకసారి సాక్ష్యం చెపితే కుర్రాళ్ళు, టీచర్లు "అది సాతాను" అని చెప్తూ నన్ను హేళన చేసారు. ఒకరోజు ఎందుకో ఈ "శబ్ధం" సంగతి ఏమిటో తెల్సుకోవాలని ఇంగ్లీషులో దానిని "హిస్సింగ్ సౌండ్" అంటారు. ఇలాంటిది ఎక్కడైనా బైబిల్లో ఉందా? చూద్దామని కంకార్డెన్స్ తిరగేసి చూసాను.

"హిస్సింగ్" అనగానే "బుస్స కొట్టుట" అనే అర్ధం వస్తుంది గనుక అందరూ దానిని సాతాను/ఘటసర్పము అని వ్యాఖ్యానిస్తున్నారు. కాని వాస్తవానికి అది దాని కరెక్టు అర్ధం కాదని నేను గ్రహించాను. యెషయా 5:26, జెకర్యా 10:8, వచనముల ప్రకారం బుస్సకొట్టుచున్న శబ్ధం అంటే పరమతండ్రి ఈలవేసి పిలుచుచున్నాడని నేను గ్రహించాను. తరువాత ఇదే విషయాన్ని నన్ను ఎగతాళి చేసిన వారికి చెపితే నోరుమూసుకున్నారు. అప్పుడు నేను ఏమనుకున్నానంటే "పెద్ద పెద్ద బోధకులమంటూ హడావిడి చేస్తున్న వీళ్ళకి బైబిలు గూర్చి లోతుగా తెలియదని, తెలియని విషయములను తెలిసినట్లుగా చెప్తున్న అబద్దకులని" గ్రహించాను. అప్పటి నుండి వాళ్ళను, వాళ్ళ బోధను ఒక కంట కనిపెడుతూ ఉండే వాడిని. ఆవిధంగా అన్ని డినామినేషన్ల బోధలనూ పరిశీలించడం చేసాను. సత్య మనేది ఏదో ఉంది గాని వీళ్ళు చెప్పేది సత్యం కాదని గ్రహించాను. అప్పటి నుండి నేను స్వయముగా బైబిలును చదవడం, పరిశీలించడం చేస్తూవచ్చాను. అప్పటి నుండి అనేక మందితో నాకు విబేధాలు ఏర్పడ్డాయి. బైబిలు కాలేజీలోనూ నన్ను ఒక వింత వ్యక్తిగా చూసేవారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని వచ్చి ఏజెన్సీ ఏరియాలో పనిచేసాను. అక్కడ క్రైస్తవ సంఘలలో మిషనరీలు, పెద్దలు, పాస్టర్లు ఆడే రాజకీయములు అన్నీ చూసాను. తర్వాత వేరొక సంస్థలో బైబిలు టీచరుగా పనిచేసాను. అక్కడా అదే తంతు. మెస్సీయ పిలుపుమేరకు జీతగాడిగా కాక స్వతంత్రుడిగా జీవించాలని వాటిని వదిలి బయటకు వచ్చాను. ఏది సత్యమో ఏది అబద్ధమో తెల్సుకొనే నేపధ్యంలో చాలా సం॥లు గడిచిపోయాయి. క్రైస్తవ్యం ఎంత మోసంలో ఉందో గ్రహించాను. చాలా మంది పెద్ద పెద్ద బోధకులమనబడిన వారితో వాదించాను, తర్కించాను, గొడవపడ్డాను, వాక్యం ద్వారా ఖండించాను.కాని అది అంతా వ్యర్ధం గానే అయ్యింది.

ఆఖరికి, పరమతండ్రి నాకు బయలుపర్చిన విషయములన్నీ మోసపోతున్న క్రైస్తవ విశ్వాసులకు బోధించాలనెడి తపనతో పత్రికా ఎడిటర్ గా మారాను. చాలామంది క్రైస్తవ బోధకులు నన్ను మోసం చేసారు. వాళ్ళను, వాళ్ళ మోసాలను విడిచి స్వతంత్రుడనై సేవ చేయుచున్నాను. 18 సం॥లు సైకిలు త్రొక్కి సువార్త చేసాను. తరువాత మెస్సీయ కరుణించగా మోటార్ సైకిల్‌పై ఆంధ్రాలోని అన్ని జిల్లాలు తిరిగి పత్రికలు పంచి సువార్త చేసాను. మొదట్లో ఉన్న దానికన్నా యిప్పుడు ప్రజలుకూడా సత్యమును బాగుగా తెల్సుకుంటున్నారు. పత్రికా పరిచర్య ద్వారా అనేకమంది సత్యమును తెల్సుకున్నారు. అబద్దబోధకుల బారినుండి బయటకు వచ్చి రక్షించబడుచున్నారు. పరమతండ్రి మమ్ములను దీవించి సహాయం చేసినారు. అందుకే మోసపోవుచున్న మా సోదర సోదరీమణుల కొరకు ఈ వెబ్‌సైట్ పెట్టాలని నిర్ణయించాము.

మొట్టమొదటిగా " కావలివాని బూరధ్వని" అనే పత్రిక నడిపించాను. తరువాత గవర్నమెంటు వారు దానిని "సత్యమునకై పోరాటం" అను పేరుకు రిజిస్ట్రేషన్ చేసారు. అటులనే "Contention For Truth" అనే ఇంగ్లీషు పత్రికను చాలా కాలం నడిపాము."Universal Truth" అనే E-Mail పత్రిక కూడా నడుపుచున్నాము. ఏది ఏమైనా ఆంధ్రాలోను, ఇండియాలోను అనేక మందికి మా పత్రికలు సత్యమును నేర్పినవి, బోధించినవి. అందులకై పరమతండ్రికి వందనములు చెల్లించుచున్నాము.

ఈ వెబ్‌సైట్ ద్వారా కూడా అనేక మంది సత్యమును తెల్సుకొని, అబద్ధ బోధకుల ద్వారా మోసపోకుండా సత్యాన్వేషులై పరలోకరాజ్యం చేరాలనెడిదే మా ప్రగాఢవాంఛ. ఈవెబ్‌సైట్ ద్వారా మీరు దీవించబడితే ఇతరులను పరిచయం చేయండి. యషువ మెస్సీయ మిమ్మును అత్యధికంగా దీవించును గాక !

సదా ఆయన సేవలో
బ్రదర్ ఐజక్ ఇ.కుసుమ.
అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ ఎలోహిం - ఇండియా
మలికిపురం - 533 253,
తూ॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్



జీవముగల ఎలోహీం సమాజములోని సహోదరీమణులు (మలికిపురం)

(నేను భూమిని... 2వ పేజి నుండి)

పడద్రోసెదను" (యిర్మియా 49:16). కాబట్టి మనం ఇతర గ్రహాలలో నివాసం ఉన్నను, అక్కడ నుండి క్రిందికి పడవేస్తానని ఆయన సెలవిచ్చుచున్నాడు.

అప్పుడు మనం ఏమౌతామో ఒక్కసారి ఆలోచించండి. "ఆకాశములు యావె వశము, భూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు" (కీర్తన 115:16). ఈ లేఖనం బట్టి మనకు కనిపించే ఆకాశం కాకుండా ఇంకా ఆకాశములు ఉన్నవని స్పష్టమవుతున్నది. అదేవిధంగా 148 కీర్తనలో భక్తుడు పరమాకాశములారా అని సంబోధి స్తున్నాడు. ఆకాశములను వ్యాపింపచేసి భూమి పునాదులను వేసిన యావెను (యెషయా 51:13) అని సెలవిచ్చుచున్నాడు.

ఆదియందు ఎలోహీం భూమ్యాకాశములను సృజించాడు. ఆ తర్వాత భూమిమీద విత్తనములిచ్చు చెట్లను, జంతువులను, పక్షులను, నీటిలోని చేపలను సృజించాడు. అప్పుడు ఎలోహీం మానవునితో పక్షులును, చేపలను, పశువులను భూమి మీద ప్రాకు జీవిని ఏలుకొమ్మని చెప్పెను. (ఆదికాండం 1వ అధ్యాయం).

అప్పటినుండి మానవుడు భూమి మీద ఉన్న ప్రతిజీవిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. భూమిని సేద్యం చేసి అనేకమైన పంటలు పండిస్తున్నాడు. ఆహారాన్ని సంపాదిస్తున్నాడు. అంతే కాకుండా భూమినుండి, బొగ్గు, పెట్రోలియం వంటి విలువైన వాటిని త్రవ్వి తీసి వాటిని తన అవసరాలకు వాడుకొంటున్నాడు. ఇనుము, బంగారం, వజ్రాలు వంటివి మనకు భూమినుండే లభిస్తున్నాయి. మానవుడు జీవించడానికి అత్యవసరమైనవి గాలి, నీరు భూమి మీదనే ఉన్నాయి. అంతరిక్షంలో అంతా భారరహిత స్థితి. ఆయన మానవుని మేలుకొరకు వివిధ కాలాలు, ఋతువులు ఏర్పాటు చేసాడు (ఆది 8:23). జంతువులను, చేపలను, పక్షులను చెట్లను మానవుడు ఆహారంగా ఇంకా అనేక విధాలుగా ఉపయోగించుకొంటున్నాడు.

ముఖ్యంగా చెట్లవల్ల మానవుని అవసరమైన ఆక్సిజన్ వాయువు లభించుచున్నది. చెట్లవల్ల వర్షాలు కురుస్తాయి. ఈ విధంగా మానవుడు జీవించాలంటే చెట్లు, పశువులు, పక్షులు, చేపలు మొదలైనవి అన్ని అవసరం. కాబట్టి సర్వశక్తిమంతుడైన యావె తన అపరిమితమైన జ్ఞానంతో ఇవన్నీ భూమి మీద మానవుని కోసం ఏర్పాటుచేసాడు. మరే గ్రహం మీద ఇటువంటి ఏర్పాట్లు లేనేలేవు. ఈ భూమి మీద తప్ప మనిషి మరి ఏ చోటను జీవించలేడు. ఈ మధ్య మానవులు అంతరిక్షం గురించి పరిశోధనలు ముమ్మరం చేస్తున్నారు.

"సూపర్ ఎర్త్" అనే భూమిని పోలిన భూమి కనిపెట్టారుగాని అది మానవుడు జీవించడానికి అనుగుణంగా లేదని తేల్చేసారు. ఏదో విధంగా మనిషి 'యావె' ఉగ్రతనుండి తప్పించుకోవాలని తన పరిశోధనలు ముమ్మరం చేస్తున్నాడు. ఇతర గ్రహాలలో నివాసం కోసం అన్వేషిస్తున్నాడు. ఆ గ్రహాలలో మనిషికి గాలి, నీరు, చెట్లు, పక్షులు, జంతువులు, భూచరములు, జలచరములు ఎక్కడ నుండి వస్తాయి? అని లేకుండా మనిషి జీవించగలడా? ఆలోచించండి.

సైన్యములకు అధిపతియగు 'యావె' ఉగ్రతకును, ఆయన కోపాగ్ని దినమునకును ఆకాశము వణకునట్లును భూమి తన స్థానము తప్పునట్లును నేను చేసెదను (యెష్షయా 13:13). అంత భయంకరమైన ఉగ్రత తప్పించు కోవాలంటే యావెను వెదకి ఆయన్ని ఆశ్రయించండి. యావె సెలవిచ్చిన ప్రకారం చేయండి.

సర్వశక్తిమంతుడైన యావె నీనెవె పట్టణాన్ని నాశనం చేయబోవుచున్నాడని ప్రవక్తయైన యోనా ద్వారా సెలవిచ్చినపుడు ఆ దేశంలో రాజు మొదలుకొని సామాన్యులవరకు, పిల్లలు, పెద్దలు గోనెపట్ట ధరించి ఉపవాసమున్నారు. పశువులతో సహా ఉపవాసమే. వారు మారుమనస్సు పొందారు. తద్వారా యావె ఉగ్రత నుండి తప్పించుకొన్నారు.

ఆనాడు పాపముతో నిండిపోయిన ప్రజలను జలప్రళయం ద్వారా నాశనం చేసి నీతిమంతుడైన నోవహును మాత్రం ఓడలో దాచి రక్షించాడు. సొదమగొమొఱ్ఱా పట్టణాలను అగ్నిగంధకాలతో నాశనం చేసి ఆ చోట నుండి లోతును తప్పించాడు. ఈ చివరి కాలంలో కూడా ఆయన మరల భూమి మీదకు వచ్చి ఎవరైతే ఆయన యందు విశ్వాసము ఉంచి, ఆయన ఆజ్ఞలను, కట్టడలను పాటిస్తారో వారిని తనతో కూడ తీసుకొని పోతాడు. భక్తిహీనులను అగ్నితో నాశనం చేస్తాడు.

కాబట్టి సహోదరులారా! ఆ మహా భయంకరమైన ఉగ్రత నుండి తప్పించుకోవాలంటే యావెను గూర్చిన పరిపూర్ణ సత్యాన్ని తెలుసుకోండి.

ఆయన యందు భయభక్తులు కలిగి, ఆయన మానవుల మేలు కొరకు అనుగ్రహించిన ఆజ్ఞలను, కట్టడలను అనుసరించండి. అప్పుడు మీరు యుగయుగములు యావె సన్నిధిలో ఆనందిస్తారు.

*(క్రైస్తవ సంఘాలు...2వ పేజి నుండి)*

15వ తారీఖున పుట్టాడు అని పత్రిక పట్టుకెళ్ళి యిస్తే, "ఏమంటే అవ్వనివ్వండి అది నాకు అనవసరం. ఒకవేళ నేను బ్లండర్‌లో బ్రతికినా ఇలాగే ఉంటాను కాని మీ పత్రికలు నాకువద్దు" అని అన్నాడు. అప్పుడు మేమన్నాము, "నీవు ఎలాగైనా బ్రతుకు అది మాకు అనవసరమే, కాని నీవు అబద్ధాలు ప్రచారం చేస్తున్నావు. ప్రజలను మోసగిస్తున్నావు. నీవు పట్టుకున్న బైబిలు ప్రకారం నీవు చెప్పే మాటలు లేవు అన్నాము. అది వానికి అనవసరం. ప్రజలకు కూడా వాడు ఎలాబ్రతికినా ఫరవాలేదు. క్రిస్మస్‌కి పలావు పెడితే చాలు. ఇది బోధకులు, సంస్థలు నడిపే వాళ్ళ స్థితి. మాబంధువులే సంస్థల్లో బోధకులుగా ఉన్నారు. వాళ్ళకి కూడా కావలసింది డబ్బు, హోదా అంతేగాని సత్యము, వాక్యము అవసరం లేదు. అబద్ధాలు బోధించేస్తున్నారు. రక్తసంబంధాలు తెంపేసుకున్నారు. సత్యము అనేసరికి సర్‌మని లెగిసిపోతున్నారు. బి.పిలు రైజ్ అయిపోయి కేకలువేస్తున్నారు. పత్రికలు పంపిస్తుంటే వెనక్కి త్రిప్పి పంపిస్తున్నారు. చెడు ప్రచారములు చేస్తున్నారు. చెయ్యగలిగిన మోసాలు అన్నీచేస్తూ పైగా మమ్మల్ని మోసగాళ్ళగా చిత్రికరిస్తున్నారు. ముఖాముఖిగా రారు, వస్తే నిలువలేరు.

ఒకసారితెలంగాణా ప్రాంతంలో సువార్తచెయ్యడానికి వెళ్ళాము. బండికి ఇద్దరుచొప్పున అయిదు మోటర్ సైకిళ్ళపై సువార్తచేస్తూ ఒక ప్రదేశంలో కొంతమంది ప్రార్థనకు కూడి యుండగా వారికి పత్రికలు ఇచ్చి వస్తున్నారు మా సహోదరులు. ఈలోగా ఆ చర్చి పాస్టరు పత్రికలు తీసుకొని చదివి మా సహోదరులకు ఫోన్ చేసి బూతులు తిడుతూ, చంపేస్తాను, పొడిచేస్తాను నా కొడుకుల్లారా మీ వెనకే కత్తివేసుకొని వస్తున్నాను అని అన్నాడు. మా సహోదరులు మెల్లగా అదిలాబాద్ వచ్చి విషయం చెప్పారు. అప్పుడు నేను ఫోన్‌చేసి, ''ఏమిటి చంపేస్తాను పొడిచేస్తానంటున్నారట, అయితే నీవు నిజంగా క్రీస్తు బిడ్డవైతే కత్తిపట్టుకునే నీవు అదిలాబాద్ పోలీస్ స్టేషన్ దగ్గరకురా. మేము అక్కడే ఉంటాము. నీ నంబర్ పోలీస్ స్టేషన్‌కి ఇస్తాము రా" అన్నాను. అదికాదు అయ్యగారు, ఇది కాదు అయ్యగారు అంటున్నాడు. **పాస్టర్లు పోలీసులకి జడుస్తున్నారు కాని పరమతండ్రికి జడవడంలేదు**. పాస్టర్లు ద్రాక్షతోట గుత్తకాపుల్లా (మత్తయి 21:35,36) కొట్టడానికి, చంపడానికి, రాళ్ళు రువ్వ డానికి చూస్తున్నారు. రక్షకుడైన యషువ మెస్సీయనే వాళ్ళ సమాజముల నుండి సంస్థల నుండి బయటకు గెంటివేసారు. పేరుకే ఈ క్రైస్తవ సంఘాలన్నీ మెస్సీయవి. కాని వాస్తవంగా చెప్పాలంటే అధికారం ఈ సంఘనాయకులవే.

"**ఆ దినమున ఏడుగు స్త్రీలు ఒక్క పురుషుని పట్టుకొని-మేము మా అన్నమే తిందుము, మా వస్త్రములే కట్టుకొందుము. నీ పేరు మాత్రము మాకుపెట్టి మా నింద తీసివేయుమని చెప్పుదురు.**" (యెషయ 4:1)

అయితే మెస్సీయ ఏమంటున్నాడో చూద్దామా! "**మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజము గా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. సత్యము మిమ్మును స్వతంత్రులనుగాచేయనని చెప్పుగా...**" (యోహాను 8:31,32).

బోధకుల్లారా! మీరు చెప్పే సత్యము ఏది? మీకున్న స్వతంత్ర్యత ఎక్కడ? మిషనుల్లోనూ/డినామినేషనుల్లోనూ బానిసలుగా బ్రతుకుతూ అబద్దాలు బోధించే మీకు తెలిసిన సత్యము ఏమిటి? మీకు స్వతంత్రత ఎక్కడుంది? ఒక సూపర్‌వైజర్‌ని అడిగాను, "నీవు నీ మిషనరీని/బిషప్పుని కాదని ఏమైనా చేయగలవా?" అని. వీడే సంస్థకి బానిస, వీడు మిషనీరీని ఏమి ఎదిరించగలడు? సాతానుని ఏమి ఎదిరించగలడు? సత్యాన్ని ఎదిరించమంటే ఎదిరించగలడు. సత్యసంబంధులపై చెడు ప్రచారం చెయ్యమంటే చాలా బాగా చెయ్యగలడు. ఇలాంటి సూపర్‌వైజర్లు మిషనుకి దాసులుగాని ఎలోహీమునకు దాసులు కారే? ప్రజలకు కూడా వాక్యం తెలియదు గనుక.

యషువ మెస్సీయయే మన ప్రధాన యాజకుడు. ఆయనే మన మాదిరి, గురువు అయినపుడు ఆయనను గూర్చి పూర్తి వివరములు మనకు తెలియవద్దా? పదివేల మంది పురుషులలో (పదివేల డినామినేషన్లు ఉన్ననూ) అతని గుర్తింపవచ్చును, ప॥గీతములు 5:10, పదివేలమంది ఉపదేశకులున్ననూ మనకున్న తండ్రి ఒక్కడే 1 కొరింథీ 4:15. నా గొఱ్ఱెలు నా స్వరము విననని ఆయన అంటున్నాడు. నిజమైన ఆయన స్వరమును నీవు వినివుంటే ఏ పనికి మాలిన స్వరమూ (సిద్ధాంతము) నిన్ను కలవరపరచదు. అరువదిమంది రాణులును, ఎనుబదిమంది ఉపత్నులును లెక్కకు మించిన కన్యకలును కలరు. నా పావురము నా నిష్కళంకురాలు ఒక్కతే (ప॥గీతములు 6:8,9) అని ఆయన అంటున్నాడు.

"మాది రాణి సంఘము, మాది ఉపపత్ని సంఘము, మాది మాత్రమే కన్యక సంఘము (పురుషుని ఎరుగని) అని డినామినేషన్లు తెగ పోల్చేసుకుని సంబరపడిపోతున్నాయి, కాని మెస్సీయ ఏమంటున్నాడో చూసారా? నా పావురము, నా నిష్కళంకురాలు ఒక్కతే అంటున్నాడు.

ప్రియసహోదరుడా! నీవు పావురమువలె ఉన్నావా? లేక గుంటనక్క (సూపర్‌వైజర్) వలె ఉన్నావా? సంస్థానాధిపతీ! నీవు పావురము వలె నున్నావా? లేక పావురములతో వ్యాపారం చేయువానివలె ఉన్నావా? నిష్కళంకము అంటే కళంకం లేని జీవితం జీవిస్తున్నావా?

"నా యందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును (యోహాను 8:46) అని మెస్సీయ సవాల్ చేసిన రీతిగా నీవు చేయగలవా? నీవు ఎవరి ఆధీనంలో ఉన్నావు? ఎవరి ఆధీనంలో నీవు ఉండాలో నీకు యిప్పటికైనా అర్థమయ్యిందా కూలి బోధకుడా?

క్రైస్తవ సంస్థానాధిపతులు అహం, గర్వం విడిచి సమాజములను మెస్సీయ బోధకు మళ్ళించాలి. నేను, నా అనే గర్వాన్ని వదిలి, "నీ చిత్తమే నాపట్ల సిద్ధింపచెయ్యి తండ్రీ!" అని యషువ మెస్సీయ మాదిరిలోకి రావాలి.

క్రైస్తవ బోధకులు సంస్థ రూల్సు, రెగ్యులేషన్స్ వదిలి పరమ తండ్రి చిత్తాన్ని చేయడానికి కూలి బోధ వీడి బయటకు వచ్చి సత్యమును నేర్చుకొని స్వతంత్రులుగా జీవించాలి.

క్రైస్తవ విశ్వాసులు పక్షపాతం వదిలి సత్యమును నేర్చుకోవాలి. దురభిమానం వదిలి సత్యాన్వేషులుగా మారాలి.

బబులోను (అంటే కలవరం) నుండి బయటకు రావాలి. బాబూ, నాయనా అంటూ మెస్సీయ మోకాళ్ళపై పడాలి. యాజకుల్లారా! మీరు యాజకుల్లాగే ఉండండి. దమ్మీలుగా వాడి క్రింద వీడి క్రింద ఉండకండి. ప్రధాన యాజకుడు మనపైన ఉన్నాడు. ఆయనను చూడండి. ధనం కోసం, హోదా కోసం మనుష్యులవైపుకు చూడకండి. మీ స్థానంలోకి సాతాను గాళ్ళను రానివ్వకండి. బబులోను నుండి బయటకు రండి...

సంస్థలనుండి బయటకు రండి. కూలి బోధల నుండి బయటకు రండి. పారంపర్యాచారము నుండి బయటకు రండి. సాతాను ఆధీనం నుండి సంస్థానాధిపతుల ఆధీనం నుండి, మానవ ఆధీనం నుండి బయటకు రండి.

"**నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్ళలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని విడిచి రండి.**" (ప్రకటన 18:4)

"**బయలువెళ్ళుడి అని బంధింపబడిన వారితోను, బయటకు రండి అని చీకటిలోనున్నవారితోను చెప్పుచు...**" (యెషయా 49:8). బయటకు రండి అని అంటున్నాడు.



*జీవముగల ఎలోహీం సమాజములోని సహోదరులు (మలికిపురం)*

## గమనిక

జీవముగల ఎలోహీం సమాజముల వారి వెబ్‌సైట్ నిర్మించబడినది. మీకు సత్యమును గూర్చి లోతుగా తెలుసుకోవాలన్న అభిలాష ఉన్నచో మా వెబ్‌సైట్‌ను దర్శించండి, అందులో సత్యమును గూర్చిన ఎన్నో పత్రికలను, సందేశములను కనుగొనగలరు. అదేవిధముగా మీకు ఏమైన సందేహములు ఉన్నచో మమ్మల్ని సంప్రదించగలరు, మా వెబ్‌సైట్ అడ్రస్:

**www.aotle-india.org**

# రెండవ పస్కా?

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

పస్కా అనునది యవె నియామక కాలములలో ఒకటి (లేవీ 23:4,5) రెండవ పస్కా అనునది ఆయన నియమక కాలములలో లేదు. యావె నాయకత్వంలో స్వల్ప వ్యాజ్యెములు న్యాయాధిపతులు తీర్చుచు కఠిన వ్యాజ్యెములను మోషే యొద్దకు తెస్తూ ఉండేవారు (నిర్గమ 18:21-27-ద్వితీ 1:16-18) న్యాయపు తీర్పు ఎలోహీందే గనుక తోరాలో వ్రాయబడని వాటికి తీర్పు నిమిత్తమై మోషే యొద్దకు వచ్చిన వ్యాజ్యెములను మోషే ఎలోహీం అయిన యావె యొద్ద విజ్ఞాపన చేసి తీర్పు చేసెడివాడు అట్లు చేసిన తీర్పులలో

1. విశ్రాంతిదినమున కట్టెలు ఏరిన వాని విషయం : సంఖ్యా 15:32-36.
2. యావె నామమును దూషించిన వాని విషయం : లేవి 24:10-23.
3. కోరహు దాతాను అబిరాముల విషయం : సంఖ్యా 16: 16 - 32.

మొ॥నవి పరమ తండ్రియైన యావె తీర్పుచేసిన శిక్ష విధించినాడు ఇలాంటి సమస్యయే పస్కా నాడు వచ్చింది. సంఖ్యా 9:4-7 అప్పుడు మోషే మీ విషయమై యావె ఏమి సెలవిచ్చునో తెల్సుకొందునని చెప్పి వారిని రెండవ నెల 14వ దినమున ఆచరించమని చెప్పినాడు. వారు పస్కా ఆచరించక పోవుట ఒక ముఖ్యమైన కారణము ఉన్నది. అదేమనగా " నరశవమును ముట్టి అపవిత్రులైరి" సంఖ్యా 19:11-22 ప్రకారం నరశవమును ముట్టిన వాడు ఏడు దినములు అపవిత్రుడై యుంటాడు. అయితే పరమ తండ్రియైన యావె "దూర ప్రయాణము చేయుచూ నుండినను" అను వేరొక మినహాయింపు కూడా ఇచ్చుట జరిగినది. గనుక ఆ సం॥ములో మొదటి నెల 14వ తేదీన పస్కా ఆచరించని:

1. నరశవమును ముట్టినవారును
2. దూర ప్రమాణము చేయుచుండిన వారును

రెండవ నెల 14వ దినమున పస్కా ఆచరించుటకు యోగ్యత కలిగి యున్నారు. అది అప్పటికే పరిమితంగాని అన్ని సం॥రాలు రెండవ పస్కా అంటూ మోషే చెయ్యలేదు. ఇశ్రాయేలీయులు కూడా అలా ఆచరించినట్లు గ్రంథములో కనబడదు. గనుక రెండవ పస్కా అనునది యావె మినహాయింపుగా వారికి యిచ్చినదే గాని నియామక కాలంగా యిచ్చినది కాదు. ఇక్కడ ఇంకొక విషయం కూడా గుర్తించుకోవాలి. సంఖ్యా 9:13, ప్రయాణములో ఉండని పవిత్రుడు పస్కా ను ఆచరించుట మానిన యెడల ఆ మనుష్యుడు తన జనులలో నుండి కొట్టివేయబడును. అతడు యావె అర్పణమును దాని నియమక కాలమున అర్పింపలేదు. గనుక ఆ మనుష్యుడు తన పాపమును తానే భరింపవలెను.

అంటే అర్థం అయ్యిందనుకుంటాను అయితే 2 దిన 30వ అధ్యాయంలోని సంగతి ఏమిటి? అంటారా? మొట్టమొదటి పస్కాయే అక్కడ జరగలేదు. 30:3వ వచనం రాజును అధిపతులును కలిసిచేసిన సమావేశం అది. 30:4వ వచనం. ఇక్కడ కూడా మీరు తప్పుగా అర్థంచేసుకొనుటకు అవకాశంలేదు. గనుక "రెండవ పస్కా" అనే తలంపు మానుకోండి.



Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E. G. Dt and Published at Malikipuram. @ Editor Isaac E. Kusuma. All rights reserved.